పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 84. అల్ ఇన్‌షిఖాఖ్ సూరా పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 25 ఆయత్‌లు, ఒక రుకూ ఉన్నాయి.

మక్కా జీవిత ఆరంభకాలంలో అవతరించిన సూరా ఇది. దైవప్రవక్త (స) మక్కావాసులకు ఖియామత్ వచ్చే వార్తను వినిపిస్తుండగా తిరస్కారులు దాన్ని కఠినంగా తిరస్కరించసాగారు. ఈ సూరాలోని చర్చనీయాంశం ఆఖిరత్ (పరలోకం). అది శిక్షా, బహుమానాల కోసం వస్తుంది. పాపం, పుణ్యంలో విచక్షణ కోసం వస్తుంది. ఈ ప్రపంచంలో పుణ్యాత్ములు, పాపాత్ములు అందరూ ఉన్నారు. కాని పరలోకంలో అలా జరుగదు. మంచివారు, చెడ్డవారు వేర్వేరుగా అయిపోతారు.

మంచివారు స్వర్గంలో ప్రవేశిస్తే, చెడ్డవారు నరకంలో ప్రవేశిస్తారు. ఆయత్ 6 నుండి 19 వరకు మనిషి తన ప్రమేయం ఉన్నా లేకపోయినా తన ప్రభువు ఎదుట హాజరయ్యే గమ్యం వైపునకు తనకు యిష్టం ఉన్నా లేకపోయినా సాగిపోతున్నాడు అని తెలియజేయబడింది. మానవులు రెండు భాగాలుగా విడిపోతారు. కర్మల పత్రాలు కుడి చేతిలో ఇవ్వబడిన వారు సాఫల్యం పొందుతారు. స్వర్గంలో ప్రవేశిస్తారు. ఎడమచేతికి కర్మల పత్రాలు ఇవ్వబడినవారు విఫలురవుతారు. నరకంలో ప్రవేశిస్తారు. ఎలాగయినా మరణం వస్తే బాగుండునని వారు కోరుకుంటారు. కాని అది రాదు. దైవప్రవక్త (స) సెలవిచ్చారు : "నరకం కోరికలతో కప్పబడింది. స్వర్గం అవాంఛనీయమైన ఇష్టంలేని వస్తువులతో కప్పబడింది." ఈనాటి మానవుడు కోర్కెల సాధనలో జీవితం గడుపుతున్నాడు. నరకానికి వెళ్ళే దారివైపు పోతున్నాడు. పరలోక చింతనతో సత్కార్యాలు చేయడం స్వర్గం వైపునకు వెళ్ళేమార్గం.

## 84. అల్ ఇన్‌షిఖాఖ్

**ఆయత్‌లు : 25** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) ఆకాశం బ్రద్దలయినప్పుడు (2) మరియు అది తన ప్రభువు ఆజ్ఞను శిరసావహించినప్పుడు. ఇంకా తన ప్రభువు ఆజ్ఞకు తల ఒగ్గటం దానికి వాజిబ్ కూడా. (3) ఇంకా భూమి చదునుగా చేయబడినప్పుడు (4) ఇంకా దాని లోపల ఉన్నదంతా బయటకు విసిరివేసి పూర్తిగా ఖాళీ అయిపోతుంది. (5) తన ప్రభువు ఆదేశాన్ని పాటిస్తుంది. తన ప్రభువు ఆదేశాన్ని పాటించడమే దానికి తగినది.

آيَاتُهَا 25 — سُوْرَةُ الْاِنْشِقَاقِ 84 مَكِّيَّةٌ — رُكُوْعُهَا 1

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا السَّمَآءُ انْشَقَّتْ ﴿1﴾

وَاَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿2﴾

وَاِذَا الْاَرْضُ مُدَّتْ ﴿3﴾

وَاَلْقَتْ مَا فِيْهَا وَتَخَلَّتْ ﴿4﴾

وَاَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ﴿5﴾

يَٰٓأَيُّهَا ٱلۡإِنسَٰنُ إِنَّكَ كَادِحٌ إِلَىٰ رَبِّكَ كَدۡحٗا
فَمُلَٰقِيهِ ﴿6﴾
فَأَمَّا مَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ بِيَمِينِهِۦ ﴿7﴾ فَسَوۡفَ
يُحَاسَبُ حِسَابٗا يَسِيرٗا ﴿8﴾ وَيَنقَلِبُ إِلَىٰٓ
أَهۡلِهِۦ مَسۡرُورٗا ﴿9﴾ وَأَمَّا مَنۡ أُوتِيَ كِتَٰبَهُۥ وَرَآءَ
ظَهۡرِهِۦ ﴿10﴾ فَسَوۡفَ يَدۡعُواْ ثُبُورٗا ﴿11﴾
وَيَصۡلَىٰ سَعِيرًا ﴿12﴾ إِنَّهُۥ كَانَ فِيٓ أَهۡلِهِۦ
مَسۡرُورًا ﴿13﴾ إِنَّهُۥ ظَنَّ أَن لَّن يَحُورَ ﴿14﴾
بَلَىٰٓۚ إِنَّ رَبَّهُۥ كَانَ بِهِۦ بَصِيرٗا ﴿15﴾ فَلَآ أُقۡسِمُ
بِٱلشَّفَقِ ﴿16﴾ وَٱلَّيۡلِ وَمَا وَسَقَ ﴿17﴾
وَٱلۡقَمَرِ إِذَا ٱتَّسَقَ ﴿18﴾ لَتَرۡكَبُنَّ طَبَقًا عَن
طَبَقٖ ﴿19﴾ فَمَا لَهُمۡ لَا يُؤۡمِنُونَ ﴿20﴾ وَإِذَا
قُرِئَ عَلَيۡهِمُ ٱلۡقُرۡءَانُ لَا يَسۡجُدُونَۤ۩ ﴿21﴾

السجدة 13

(6) ఓ మనిషీ! నీవు నిరంతరాయంగా నీ ప్రభువు వైపుగా సాగిపోతున్నావు. ఇంకా ఆయనను ఒకానొక రోజు కలవనున్నావు. (7) ఇక కర్మల పత్రాలు కుడి చేతికి ఇవ్వబడిన వారు (8) వారితో సులభంగా లెక్క తీసుకోబడుతుంది. (9) ఇంకా అతడు తన ఇంటివారి వైపు సంతోషంతో వస్తాడు. (10) ఇంకా కర్మల పత్రాలు వీపు వెనుక నుండి ఇవ్వబడినవాడు అంటే, ఎడమ చేతికి ఇవ్వబడిన వాడు (11) తన చావును పిలుస్తాడు. (12) వాడు నరకంలో వేయబడతాడు. (13) ఇతడు తన ఇంటివారితో సుఖభోగాలలో ఉన్నాడు. (14) తాను ప్రభువు ఎదుటకు వెళ్ళవలసిన పనే లేదని భావించేవాడు. (15) ఎందుకు వెళ్ళడు? వాస్తవానికి అతడి ప్రభువు అతడ్ని చూస్తూనే ఉన్నాడు.

(16) లేదు, సాయంత్రపు ఎండసాక్షిగా! (17) ఇంకా రాత్రి మరియు అది ప్రోగు చేసుకునే వస్తువుల సాక్షిగా (18) చంద్రుని సాక్షిగా పరిపూర్ణం అయినపుడు (19) మీరు తప్పక ఒక స్థానం నుండి మరొక స్థానానికి అంచెల వారీగా చేరుకుంటారు. (20) వారికేమయింది? వారెందుకు విశ్వసించరు? (21) వారి ఎదుట ఖుర్ఆన్ పఠించబడినప్పుడు ఎందుకు సజ్దా చెయ్యరు?

1 – 15 వాక్యాలు

ఈ ఆయత్‌లలో మానవుడు క్రమక్రమంగా తన ప్రభువు వైపునకు ప్రయాణిస్తున్నాడని తెలుపబడింది. బాల్యం, యవ్వనం, తర్వాత వృద్ధాప్యం, తర్వాత మరణం. మరణం అంటే ప్రభువు దగ్గరకు వెళ్ళిపోవడం. తర్వాత అక్కడ దైవం లెక్క తీసుకుంటాడు. మానవులందరూ రెండు భాగాలుగా విభజించబడతారు. సద్గుణాలు కలవారి కర్మల పత్రాలు కుడిచేతికి ఇవ్వబడతాయి. వారు సఫలురు అవుతారు. దుర్గుణాలు కలవారి కర్మల పత్రాలు ఎడమ చేతికి ఇవ్వబడతాయి. వారు విఫలురు అవుతారు.

16 – 21 వాక్యాలు

తిరస్కారులు, ముష్రికులు పరలోకం సంభవించేది లేదని, మా లెక్క తీసుకునేవారు ఎవరూ లేరనీ, కనుక శిక్షా బహుమానాల ప్రసక్తే లేదని అనేవారు. జవాబుగా అల్లాహ్ సెలవిచ్చాడు :

| | |
|---|---|
| (22) పైగా ఈ తిరస్కారులు అందుకు వ్యతిరేకంగా తిరస్కరిస్తున్నారు. (23) వీరు దాచేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (24) ఓ ముహమ్మద్! (స) మీరు వారికి బాధాకరమయిన శిక్షను గురించి తెలియజేయండి. (25) అయితే విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి ఎన్నటికీ తరగని ప్రతిఫలం ఉంది. | بَلِ الَّذِيْنَ كَفَرُوْا يُكَذِّبُوْنَ ﴿22﴾ وَاللّٰهُ<br>اَعْلَمُ بِمَا يُوْعُوْنَ ﴿23﴾ فَبَشِّرْهُمْ بِعَذَابٍ<br>اَلِيْمٍ ﴿24﴾ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا<br>الصّٰلِحٰتِ لَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ﴿25﴾ ع 1 25 9 |

తిరస్కారులారా! మీ ఈ అభిప్రాయం తప్పు. పరలోకం తప్పక వస్తుంది. పుణ్యశీలురు బహుమతికి అర్హులు. పాపులు శిక్షకు అర్హులు అవుతారు. పరలోకానికి రుజువులుగా సూర్యుడు అస్తమించిన తర్వాత ఆకాశంలో ఎర్రదనం వ్యాపించడం, రాత్రివేళకు మానవులు, పశువులు తమ తమ స్థానాలకు చేరుకోవడం, చంద్రుడు తిరిగి నెలవంకగా మారి తిరిగి క్రమంగా పెరిగిపోవడం, రాత్రి తర్వాత పగలు రావడం. అదేవిధంగా ప్రాపంచిక జీవితం తరువాత పరలోక జీవితం రావడమూ తప్పనిసరి. పరలోకం తప్పక వస్తుందని ఖుర్ఆన్ తెలియచేస్తోంది. ప్రజలు ఖుర్ఆన్ మాట సత్యమని తెలుసుకోవాలి. దాన్ని గౌరవించాలి. వారు గనక ఖుర్ఆన్ మాటపై శ్రద్ధ వహించకపోతే ఇహపరాలలో సర్వనాశనం అవుతారు.

22 – 25 వాక్యాలు

ఖుర్ఆన్ పరలోకం గురించి తెలియజేస్తోంది. ఈ విషయాన్ని తిరస్కరించినవారు నరకానికి అర్హులు అవుతారు. ఇంకా ఖుర్ఆన్‌ను సత్యమైనదిగా విశ్వసించి సదాచరణ చేసినవారు స్వర్గంలోకి వెళతారు.